కార్పొరేట్ శక్తుల కోసమే పీఎం కుసుమ్ పథకం

పీఎం కుసుమ్ పథకం కరపత్రాన్ని చూపుతున్న పోలీసు రాజులు, బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, మార్చి 25: కార్పొరేట్ శక్తులు, బడాబాబులను ఆర్థికంగా బలపర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కుసుమ్ పథకాన్ని అమలు చేస్తున్నాయని మిరుదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ సర్పంచ్ బాల్‌రాజు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పీఎం కుసుమ్ (సోలార్ ప్లాంట్) పథకం కర పత్రాన్ని చూపుతూ మంగళవారం వారు మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఎం కుసుమ్ పథకానికి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చేలా రాష్ట్ర రైతులకు కేంద్రం 30శాతం, రాష్ట్రం 30శాతం సబ్సిడీపై సోలార్ ప్లాంట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చెప్పేది ఒకటి చేసేది మరొకటి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దిలీప్‌రెడ్డి, ఆనంద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధి ఎమ్మెల్యే పల్లాతో సాధ్యం



దానంపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, మార్చి 25: నియోజకవర్గంలోని పల్లెలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ దానంపల్లి గ్రామ అధ్యక్షుడు రాచకొండ కనకయ్య అన్నారు. మండలంలోని దానంపల్లిలో సీసీ రోడ్డు నిర్మించేందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రూ. 5లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఓట్లు అవసరం వచ్చినప్పుడు ఎమ్మెల్యే తమ గ్రామానికి వస్తుండేవాడని నేడు ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించినప్పటి నుంచి ఇప్పటికే పలుమార్లు గ్రామానికి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మల్లారెడ్డి, ఆంజనేయులు, బీఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

నంగునూరు, మార్చి 25: సిద్దిపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎండీ లియాఖత్ రంజాన్ పండుగ సందర్భంగా మంగళవారం మండలంలోని హుస్సేన్‌నగర్ వాసులకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ మహేందర్‌గౌడ్, శ్రీనివాస్, హుస్సేన్‌నగర్ వాసులు ఇమామ్, హుస్సేన్ పాల్గొన్నారు.

హుస్సేన్‌నగర్‌లో రంజాన్‌తోఫా పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సంజీవ్‌రెడ్డి

బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న న్యాయవాదులు

దుబ్బాక,మార్చి 25: దుబ్బాక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మరిపెద్ది సంజీవ్‌రెడ్డి ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. మంగళవారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా చిలుకోటి నాగరాజు వ్యవహరించారు. దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మరిపెద్ది సంజీవ్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిటుకుల అశోక్, సహాయ కారదర్శిగా మాడుగుల సంతోష్‌కుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా ముత్యాల భూపతిని ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను సీనియర్ న్యాయవాది బీఎస్‌బాపురావు సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, చంద్రం, శ్రీనివాస్, రామకృష్ణ ప్రభు, సంతోష్, ప్రవీణ్‌కుమార్, మహేశ్, ఉపేందర్, భిక్షపతి, చరణ్‌తేజ పాల్గొన్నారు.

కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భిక్షపతి

హుస్నాబాద్‌టౌన్, మార్చి 25: రానున్న పరీక్షల్లో అధిక మార్కులు సాధించి హుస్నాబాద్ కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి భిక్షపతి కోరారు. కళాశాలలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు పోటీపరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్‌లో పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించేందుకు కళాశాల అధ్యాపకులు ముందుకు రావడాన్ని అభినందించారు. పోటీ పరీక్షల సెల్‌లో ఉన్న పుస్తకాలు చదువుకుని అధికమార్కులతోపాటు ర్యాంకులు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పోటీ పరీక్షల సెల్ ఇన్‌చార్జి వడ్నాల చంద్రమౌళి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, అనిల్, విజయ, సుధా మాధురి, సబీ, ఫాతిమా, రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

నవోదయకు అక్షిత ఎంపిక

వర్గల్, మార్చి 25: 2025-26 విద్యాసంవత్సరానికి నవోదయ విద్యాలయ సమితి ఆరోతరగతిలో ప్రవేశానికి గత జనవరి 18న అర్హత పరీక్ష నిర్వహించారు. మంగళవారం సాయంత్రం వర్గల్ నవోదయ విద్యాలయ సమితి ప్రిన్సిపాల్ రాజేందర్ ఫలితాలు వెల్లడించారు. ఆరో తరగతిలో 80 సీట్ల పరిమిత సంఖ్యలో భర్తీ కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అర్హత పరీక్షలో వర్గల్ మండలం రామక్కపేట ప్రభుత్వ పాఠశాలలో ఐదోతరగతి చదువుతున్న విద్యార్థిని అక్షిత ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రాజు తెలిపారు. అక్షిత నవోదయకు ఎంపిక కావడంపై ఆమె తల్లిదండ్రులు స్వామి, మనీ, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

సిద్దిపేట టౌన్,మార్చి 25: ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అన్నారు. సిద్దిపేట సిటిజన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు రమేశ్, మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని, అందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్లబ్ సభ్యులు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో ఉచితంగా అన్నిరకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సిటిజన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామబ్రహ్మచారి, స్పోర్ట్స్ సెక్రటరీ బాలకిషన్, సభ్యులు కాముని నగేశ్, శ్రీకాంత్, గంగాధర్, వెంకటేశ్వర్, సుదర్శన్, కృష్ణ, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

జగదేవపూర్, మార్చి 25: మండలంలోని తీగుల్ గ్రామానికి చెందిన రాచమల్ల యాదమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న రజక సంఘం మండల నాయకులు గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాచమల్ల ఎల్లేశ్‌తో కలిసి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడంతోపాటు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట రజకసంఘం నాయకులు యాదగిరి, శ్రీనివాస్, భిక్షపతి, నర్సింహులు, కనకయ్య నాగరాజు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

చేర్యాలలో సీపీఐ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

చేర్యాల, మార్చి 25 : ప్రభుత్వాలు ఎన్ని మారినా పేదలు,కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ 100 వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలో గాంధీ చౌరస్తా నుంచి అంగడి బజారు వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాదీఖానాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ అవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం, సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల సంక్షమం కోసం సీపీఐ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం, సమాచార హక్కుచట్టం, గృహ హింస చట్టం, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర చట్టాలు సీపీఐ సహకారంతో జరిగాయన్నారు.అనంతరం సీపీఐ సీనియర్ నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.సమావేశంలో సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు మంద పవన్, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి, అందే అశోక్, జాగిరి సత్యనారాయణ, వనేశ్, లక్ష్మణ్, శంకర్, జనార్దన్, ఈరి భూమయ్య, బాల్‌మోహన్, పద్మ, నరేశ్, రజిని, మమత తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్‌కు అనుమతి తీసుకోవాలి

వ్యాపారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేట, మార్చి 25: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ కోసం గృహవినియోగదారులు తప్పకుండా మున్సిపల్ అనుమతి తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. మంగళవారం పట్టణంలో ఆయన పర్యటించారు. పాత కూరగాయల మార్కెట్‌లో కూరగాయల విక్రయానికి వచ్చేవారికి టాయిలెట్ సౌకర్యం లేదని కమిషనర్‌కు స్థానికులు తెలుపగా, వెంటనే మూత్రశాలలకు మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. 34వ వార్డులో అండర్ గ్రౌండ్ సమస్యను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో వెలువడే వ్యర్థాలను వేరుచేసి బహి రంగ ప్రదేశాల్లో వేయవద్దని, వాటిని చిత్త సేకరణ వాహన సిబ్బందికి అందించాలని సూచించారు. 21వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ మున్సిపల్ అనుమతి లేకుండానే తీసుకోవడం గమనించి ఆ యజమానికి రూ. 15వేల జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. కాంచిట్ చౌరస్తాలో ఏవన్ చికెన్ సెంటర్ దుకాణం యజమానులు చికెన్ వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వేస్తున్నారని గమనించి వారికి రూ. 1500, జమున చికెన్ సెంటర్‌కు రూ.1000 జరిమానా విధించారు.

సాంకేతికత జోడించి బోధన చేయాలి

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీని ప్రారంభించిన భాస్కర్

గజ్వేల్, మార్చి 25: చదువులో సాంకేతికత జోడించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి భాస్కర్ సూచించారు. మంగళవారం మండలంలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీని(ఏఐ) ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రాథమిక పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఏఐ ఆధారంగా విద్యాబోధన చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, అక్కడే నాణ్యమైన బోధన అందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణ, కాంప్లెక్స్ హెచ్ఎం సుగుణాకర్, జడ్పీ పాఠశాల హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, సంతోష్, శేఖర్, యశోదకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహాలు ఆవిష్కరించాలని వినతి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంబేద్కర్ సంఘం సభ్యులు

గజ్వేల్, మార్చి 25: మున్సిపల్ పరిధిలోని మూత్రాజ్‌పల్లిలో నూతనంగా మౌంటెన్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలు ఆవిష్కరించాలని కోరుతూ మంగళవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మల్లేశం, సభ్యులు నరేశ్, నవీన్, శివకుమార్, యాదగిరి, మహేశ్, కరుణాకర్, స్వామి, దాసులు తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 25: ఉగాది, రంజాన్ పర్వదినాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అలీ కోరారు. మంగళవారం మద్దూరు పోలీస్ స్టేషన్‌లో మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మతసామరస్యంతో మెలగాలన్నారు. ఏఎస్సై విజయ్ కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తాజ్‌మహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యులు శౌకత్‌అలీ, షరిపుల్‌హాసన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశం, అర్చకుడు తిరుపతయ్య, మసీద్ కమిటీ అధ్యక్షుడు షకీల్ అహ్మద్, మతపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాల వాతావరణాన్ని అలవాటు చేయాలి

గాంధీనగర్‌లో జరిగిన ఈసీసీడేలో సీడీపీవో, ఇతర సిబ్బంది

సిద్దిపేట అర్బన్, మార్చి 25: అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల వాతావరణం అలవాటు చేయాలని సీడీపీవో శారద సూచించారు. ఈనెల 27వ తేదీవరకు ప్రాజెక్ట్ పరిధిలో కొనసాగనున్న ఈసీసీ డేలో భాగంగా మంగళవారం మండలంలోని గాంధీనగర్, పట్టణంలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పిల్లలతో పాటు తల్లిదండ్రులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ఆటల పోటీలు, పాటల కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆటలపోటీలో విజేతలైన విద్యార్థుల తల్లులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, హెల్పర్ శ్రావణి పాల్గొన్నారు.

కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న మందకృష్ణ

నంగునూరు, మార్చి 25: మండలంలోని నర్మెట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గంధమల్ల యాదగిరి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి స్వయంగా పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

సర్వమతాల సమ్మేళనం సిద్దిపేట

మాట్లాడుతున్న ఏసీపీ మధు

సిద్దిపేట టౌన్ మార్చి 25: సర్వమతాల సమ్మేళనం సిద్దిపేట అని, అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని సిద్దిపేట ఏసీపీ మధు సూచించారు.ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని స్థానిక ఎన్జీవోస్ భవన్‌లో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో అన్ని మతాలను గౌరవించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. సిద్దిపేట ఐక్యమత్యానికి మారుపేరుగా నిలుస్తున్నదన్నారు. యువత చెడుమార్గంలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పెద్దలపై ఉందన్నారు. ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యమన్నారు.సీఐలు వాసుదేవరావు, ఉపేందర్, పోలీస్ అధికారులు, వివిధ మతాల పేదలు పాల్గొన్నారు.

ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్కా రాములు

మాట్లాడుతున్న చుక్కా రాములు

సిద్దిపేట, మార్చి 25: ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.50వేల నష్ట పరిహారం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవన్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కాముని గోపాల స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ముందు చూపు లేకుండా జిల్లాలో చుట్టూ రిజర్వాయర్లు ఉన్నాయని, వాటిని నీటితో నింపి పంట పొలాలకు నీరు అందించడంలో సర్కారు విఫలమైందని ఆరోపించారు. దీనివల్ల రైతుల పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వడగండ్ల వల్ల కూడా పంటలు నష్టపోయాయని, వాటిని కూడా సర్వే చేసి పరిహారం ఇవ్వాలన్నారు సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శశిధర్, సత్తి రెడ్డి, భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, యాదగిరి, రవికుమార్, అరుణ్ కుమార్, బాలనరసయ్య, శ్రీనివాస్, శిరీష పాల్గొన్నారు.

డబ్బుతోనే సమాజంలో అంతరాలు

కృష్ణతేజ్ చేతుల మీదుగా భవిత కేంద్రానికి వాటర్ మిషన్ అందజేస్తున్న సందీప్‌కుమార్

హుస్నాబాద్‌టౌన్, మార్చి 25: నేటి సమాజంలో డబ్బుతో తేడాలు వస్తున్నాయనే విషయాన్ని గుర్తించుకోవాలని హుస్నాబాద్ అడిషనల్ కోర్టు జడ్జి కృష్ణతేజ్ అన్నారు. హుస్నాబాద్‌లోని దివ్యాంగుల పాఠశాలలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో స్వార్థమనేది కనిపించకపోవడంతో అందరూ సమానంగా ఉంటారన్నారు. సందీప్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా భవిత కేంద్రానికి ఆయన వాటర్‌మిషన్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈవో బండారి మనీల, బాలకల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనాథ్ , సోషనల్ వెల్ఫేర్ బాలుర ప్రిన్సిపాల్ శ్యామల, భవిత కేందం ఇన్‌చార్జి సద్గుణ, బార్ అసోసియేషన్‌కు చెందిన మురళీకృష్ణ, శ్రీదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

చేర్యాల, మార్చి 25 : పట్టణంలోని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ చైతన్య పాఠశాలతో పాటు మరిన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటి నుంచే విద్యార్థులకు పుస్తకాలు విక్రయిస్తున్నాయని, అడ్మిషన్లు ప్రారంభించాయని ఆరోపించారు. శ్రీ చైతన్య పాఠశాలలో అడ్వాన్స్ క్లాస్‌లు చెబుతున్నారని, విద్యాసంస్థలపై అధికారుల నిఘా కొరవడడంతో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో లెనిన్, అజయ్, రాకేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన శిబిరం

సిద్దిపేట అర్బన్, మార్చి 25: సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల కోసం ఆర్థిక అక్షరాస్యత అవగాహన శిబిరం నిర్వహించినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉపాధ్యాయులకు అవసరమైన ఆర్థిక జ్ఞానంతో సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఇందులో పొదుపు-బడ్జెట్, భవిష్యత్ ప్రణాళిక కోసం పొదుపు, సిబిల్ స్కోర్ నిర్వహణ, విద్యార్థులకు విద్యారుణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎల్‌డీవో పృథ్వీ, పాఠశాల ఉపాధ్యాయులు, సీఎఫ్ఎల్ బృందం పాల్గొన్నారు.

వీవోఏల ముందస్తు అరెస్టు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 25: సమస్యల పరిష్కారం కోసం ఐకేపీ వీవోఏలు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున మద్దూరు మండలంలోని వీవోఏలను పోలీసులు అరెస్టు చేసినట్లు ఏఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. గాగిళ్లాపూర్‌కు చెందిన వీవోఏలు యామ ఆంజనేయులు, బొంకూరి బాలమణి, నర్సాయపల్లి వీవోఏ దేవరబోయిన రేణుక, బెక్కల్‌కు చెందిన ఆరె లక్ష్మిని ముందోస్తు చర్యలో భాగంగా అరెస్టు చేసి సొంతపూచీకత్తు మీద విడుదల చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

ప్రజాస్వామ్య తెలంగాణను సాధించుకోవాలి

సిద్దిపేట టౌన్, మార్చి 25 : భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే తెలంగాణను సాధించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కనీనర్ నాగభూషణం అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి మెదక్ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్య తెలంగాణను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం పలు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. కార్యక్రమంలో ప్రజాఫ్రంట్ నేతలు సంజీవరావు, నర్సింహులు, చంద్రభాను, శ్రీనివాస్, భాస్కర్, మధుసూదన్‌రెడ్డి,సత్తయ్య,ఎల్లయ్య,విజయ్, చంద్రమౌళి,యాదవ్,రాజనర్సు,కుంటయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు అంగడి వేలం

హుస్నాబాద్‌టౌన్, మార్చి 25: హుస్నాబాద్ పశువుల అంగడివేలం మూడోసారి బుధవారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈనెల 21న నిర్వహించినప్పటికీ రూ.50లక్షలు మాత్రమే పాడేందుకు కాంట్రాక్టర్లు ముందుకురాగా వేలం ధరను తగ్గించలేమని కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ స్పష్టం చేశాడు. దీంతో కాంట్రాక్టర్లు వేలం పాటను బహిష్కరించి వెళ్లిపోయారు. దీంతో అధికారులు ఈనెల 26న అంగడి వేలం పాట నిర్వహించాలని నిర్ణయించారు.

విద్యార్థులకు పోటీ పరీక్షలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో మహాతిలక్ష్మి

బెజ్జంకి, మార్చి 25: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో మహాతిలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు ఎఫ్ఎల్ఎన్ పోటీ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు.ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, శ్రీరామ్‌శ్రీనివాస్, నజీ ర్, సుచరిత, టీచర్లు ప్రభాకర్, రజనీష్‌రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతి, రవీందర్, శంకరాచారి, సత్యం, వేణు పాల్గొన్నారు.

తైబజార్ ఆదాయం రూ.46లక్షలు

గజ్వేల్, మార్చి 25: మున్సిపాలిటీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తైబజార్‌ను మంగళవారం కార్యాలయంలో సంబంధిత అధికారులు వేలం వేశారు. తైబజార్, పశువుల సంత ఆదాయం రూ.46,46,000 వచ్చిందని కమిషనర్ నర్సయ